



# వార్త మిర్రర్

తెలుగు దినపత్రిక

మంగళవారం

04 ఆగస్టు 2026

సంపుటి : 10 సంచిక :14 రంగారెడ్డి ఎడిటర్ బి. శ్రీధర్ యాదవ్ పేజీలు 8 వెల 4/-


# యూకే, అమెరికా పర్యటనకు సీఎం రేవంత్



- విద్య, నైపుణ్యాలు, క్రీడల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి
- ప్రపంచ ప్రఖ్యాత విశ్వవిద్యాలయాలు, స్కిల్ కేంద్రాల సందర్శన
- అంతర్జాతీయ సంస్థలతో అవగాహన ఒప్పందాలకు ప్రయత్నం
- తెలంగాణలో విదేశీ విశ్వవిద్యాలయాల క్యాంపస్‌ల ఏర్పాటుపై చర్చలు
- స్కిల్స్ యూనివర్సిటీకి ప్రపంచ భాగస్వామ్యాల లక్ష్యం
- ఒలింపిక్స్ దిశగా క్రీడా మౌలిక వసతుల అధ్యయనం
- యువతకు అంతర్జాతీయ అవకాశాల కల్పనపై ప్రభుత్వ దృష్టి

తెలంగాణను విద్య, నైపుణ్యాభివృద్ధి, క్రీడా రం గాల్లో అంతర్జాతీయ ప్రమాణాలకు చేర్చే లక్ష్యంతో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి విదేశీ పర్యటనకు సిద్ధమవుతున్నారు. ఈ నెల 18 నుంచి 20 మధ్య ఆయన యూకే, అమెరికా పర్యటన ప్రారంభ మయ్యే అవకాశం ఉన్నట్లు ప్రభుత్వ వర్గాలు పేర్కొ ంటున్నాయి. హైదరాబాద్ నుంచి ముందుగా యు నైటెడ్ కింగ్‌డమ్‌కు, అక్కడి నుంచి అమెరికాకు వెళ్లనున్న ముఖ్యమంత్రి వెంట ముఖ్యమంత్రి సలహాదారు, మాజీ ప్రధాన కార్యదర్శి కె. రామ కృష్ణారావుతో పాటు పలువురు ఉన్నతాధికారులు కూడా వెళ్లనున్నట్లు సమాచారం. ఈ పర్యటనలో ప్రధానంగా ప్రపంచ ప్రఖ్యాత విశ్వవిద్యాలయాలు, పరిశోధనా సంస్థలు, నైపుణ్యాభివృద్ధి కేంద్రాలు, క్రీడా అకాడమీలను సందర్శించి అక్కడి విధానాలను అధ్యయనం చేయనున్నారు. ఉన్నత విద్యా రంగంలో అమలవుతున్న ఆధునిక విధానాలు, పరిశోధన, ఆవిష్కరణలు, పరిశ్రమలతో విద్యాసంస్థల అనుసంధానం వంటి అంశాలపై నిపుణులతో సమావేశాలు నిర్వహించనున్నారు. తెలంగాణలో విద్యార్థులకు ప్రపంచస్థాయి అవకాశాలు కల్పించేలా ఆయా సంస్థలతో భాగస్వామ్య ఒప్పందాలపై చర్చలు జరిగే అవకాశముంది. రాష్ట్రంలో ఇప్పటికే పలు అంతర్జాతీయ విశ్వవిద్యాలయాలు తమ క్యాంపస్‌లను ఏర్పాటు చేసేందుకు ఆసక్తి వ్యక్తం చేసిన నేపథ్యంలో, మరిన్ని ప్రతిష్ఠాత్మక విద్యాసంస్థలను తెలంగాణకు ఆహ్వానించేందుకు ఈ పర్యటనను వినియోగించుకోనున్నారు. విదేశాలకు వెళ్లకుండానే ప్రపంచ ప్రమాణాల విద్యను రాష్ట్రంలోనే అందించే విధంగా అంతర్జాతీయ



## నిమ్స్‌లో 1000 రోబోటిక్ సర్జరీలు.. దేశంలోనే కొత్త రికార్డ్!

- మూడేళ్ల లోపే ఈ మైలురాయిని అందుకున్న ఆసుపత్రి
- ప్రభుత్వ ఆసుపత్రుల్లో దేశంలోనే ఇదొక కొత్త బెంచ్‌మార్క్
- 90% సర్జరీలు ఆరోగ్యశ్రీ, సీఎంఆర్‌ఎఫ్ కింద ఉచితంగా నిర్వహణ
- నిమ్స్ బృందాన్ని అభినందించిన సీఎం రేవంత్, మంత్రి దామోదర



## ఎవరి సాయం లేకుండా ఎన్నికల అఫిడవిట్ నింపగలవా?

- సీఎం రేవంత్‌పై కేటీఆర్ ఘాటు విమర్శలు
- నిరుద్యోగుల అంశంలో కాంగ్రెస్‌పై కేటీఆర్ విమర్శలు
- పోలీసు నియామకాలపై ప్రభుత్వాన్ని నిలదీత
- రేవంత్ వ్యాఖ్యలపై తీవ్ర అభ్యంతరం
- రాహుల్ గాంధీ స్పందించాలని డిమాండ్
- రెండు లక్షల ఉద్యోగాల భర్తీపై ప్రశ్నలు

హైదరాబాద్ : తెలంగాణలో నిరుద్యోగుల పరిస్థితిపై బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు గుప్పించారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని ఆరోపించారు. రెండు లక్షల ఉద్యోగాల భర్తీపై సీఎం రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ స్పష్టత ఇవ్వాలని



## జోగినులకు ప్రభుత్వం అండగా ఉంటుంది: పొన్నం ప్రభాకర్

- లాల్‌దర్వాజా సింహవాహిని మహంకాళి బోనాల వేడుకల్లో పాల్గొన్న పొన్నం ప్రభాకర్
- అమ్మవారి ఆశీస్సులతో రాష్ట్రంలో వర్షాలు సమృద్ధిగా కురవాలని ఆకాంక్షించిన మంత్రి
- జోగినులకు ప్రత్యేక గుర్తింపు కార్డులు ఇస్తామని వెల్లడి

## కుంభవృష్టి ఖాయం, ప్రాణనష్టం తప్పదు.. ఉజ్జయిని రంగంలో అమ్మవారి హెచ్చరిక!



- లష్కర్ బోనాల్లో కీలకమైన రంగం కార్యక్రమం
- ఈసారి తీవ్ర ఆగ్రహంతో ఉన్నానన్న ఉజ్జయిని మహంకాళి
- కుంభవృష్టి, అగ్నిప్రమాదాలు తప్పవని హెచ్చరిక
- ఆరు నెలల్లో విగ్రహ ప్రతిష్ఠ చేయాలని అమ్మవారి ఆదేశం
- తప్పితే భారీ ప్రాణనష్టం తప్పదని భవిష్యవాణి

## అశ్వారావుపేట అభివృద్ధే ధ్యేయం: మంత్రి తుమ్మల



- తన నివాసంలో అధికారులతో సమీక్ష నిర్వహించిన తుమ్మల
- ఆయిల్ పామ్ సాగును ప్రోత్సహించాలని సూచన
- రైతులు తక్షణమే మొక్కలను



## కంచుకోటలో కిశోర్ జెండా..

- 3 దశాబ్దాల భాజపా అజేయ కోటలో సంచలన ఫలితం
- బాంకీపూర్ ఉప ఎన్నికలో ప్రశాంత్ కిశోర్ ఘన విజయం
- 18,964 ఓట్ల ఆధిక్యంతో కమలం అభ్యర్థికి భారీ షాక్
- జన్‌సురాజ్‌కు ఊపు.. బిహార్ రాజకీయాల్లో కొత్త సమీకరణాలు
- ప్రజా సమస్యలే ప్రచార అస్త్రం.. వ్యూహకర్త నుంచి విజేతగా పీకే
- భాజపా, ఆర్జేడీ ఓటు చీలికతో మారిన ఎన్నికల సమీకరణం
- మంజల్‌పూర్‌లో భాజపా, దతియాలో కాంగ్రెస్ విజయాలు
- ఉప ఎన్నికల ఫలితాలపై జాతీయ రాజకీయాల్లో ఆసక్తికర చర్చ

బాంకీపుర్ : బిహార్‌లోని బాంకీపుర్ అసెంబ్లీ ఉప ఎన్నిక ఫలితం దేశ రాజకీయాల్లో ప్రత్యేక చర్చకు దారి తీసింది. ఎన్నో ఏళ్లుగా భారతీయ జనతా పార్టీకి బలమైన కోటగా ఉన్న ఈ నియోజకవర్గంలో జన్‌సురాజ్ పార్టీ వ్యవస్థాపకుడు ప్రశాంత్ కిశోర్ విజయం సాధించడం రాజకీయంగా ప్రాధాన్యం సంతరించుకుంది. ఎన్నికల వ్యూహకర్తగా జాతీయ స్థాయిలో గుర్తింపు పొందిన ఆయన తొలిసారిగా ప్రత్యక్ష ఎన్నికల్లో విజేతగా నిలిచి తన రాజకీయ ప్రయాణంలో కీలక మైలురాయిని నమోదు చేశారు. ఉప ఎన్నికలో తొలి రౌండ్ నుంచే ఆధిక్యం కొనసాగించిన ప్రశాంత్ కిశోర్ చివరకు 18,964 ఓట్ల భారీ మెజార్టీతో భాజపా అభ్యర్థి నీరజ్ కుమార్‌ను ఓడించారు. గత మూడు దశాబ్దాలుగా భాజపా ఆధిపత్యంలో కొనసాగిన బాంకీపుర్‌లో ఈ ఫలితం రాజకీయ విశ్లేషకులను ఆశ్చర్యానికి గురిచేసింది. ముఖ్యంగా భాజపా జాతీయ అధ్యక్షుడు నితిన్ నబీన్‌కు రాజకీయంగా అత్యంత కీలకమైన నియోజకవర్గంలో కమలం పార్టీ ఓటమి చవిచూడడం (మిగతా 2వ పేజీలో)

# సింగరేణికి కొత్త ఊపిరి

## పీకేఓసీ-2 కోల్‌బ్లాక్ సింగరేణికే ఖరారు

- 25 ఏళ్లపాటు నిరంతర బొగ్గు ఉత్పత్తికి భరోసా.. 180 మిలియన్ టన్నుల నిల్వలు.. ఇంధన భద్రతకు బలం
- సుమారు రెండు వేల మందికి ఉపాధి అవకాశాలు.. జెన్‌కో వైదొలగడంతో ఏకైక బిడ్డర్‌గా సింగరేణి విజయం
- కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి హర్షం.. దక్షిణ భారత బొగ్గు అవసరాలకు మరింత భరోసా



**తెలంగాణ పారిశ్రామిక ప్రగతికి, ఇంధన భద్రతకు కీలకంగా భావిస్తున్న మణుగూరు పీకేఓసీ-2 డిప్‌సైడ్ కోల్‌బ్లాక్ చివరకు సింగరేణి సొంతమైంది. దాదాపు పాతికేళ్లపాటు నిరంతర బొగ్గు ఉత్పత్తికి మార్గం సుగమం కావడంతో సంస్థ భవిష్యత్తుకు కొత్త భరోసా లభించింది. వేలం ప్రక్రియలో జెన్‌కో వైదొలగడంతో సింగరేణి ఏకైక బిడ్డర్‌గా నిలిచి ఈ కీలక గనిని దక్కించుకుంది. ఈ విజయంతో సంస్థ విస్తరణతో పాటు వేలాది ఉద్యోగ అవకాశాలు, రాష్ట్రానికి భారీ ఆదాయం, ఇంధన రంగానికి దీర్ఘకాలిక స్థిరత్వం లభించనున్నట్లు అధికారులు పేర్కొంటున్నారు.**

భద్రాద్రి కొత్తగూడెం : భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు ఏరియాలో ఉన్న పీకేఓసీ (ప్రకాశం ఖని ఓపెన్‌కాస్ట్)-2 డిప్‌సైడ్ కోల్‌బ్లాక్ కేటాయింపుపై నెలకొన్న ఉత్కంఠకు తెరపడింది. సింగరేణి, తెలంగాణ జెన్‌కో ఈ బ్లాక్ కోసం పోటీపడగా, కేంద్ర బొగ్గు శాఖ నిర్వహించిన ఆన్‌లైన్ వేలంలో జెన్‌కో చివరి దశలో వైదొలగడంతో సింగరేణి ఏకైక టెండర్‌దారుగా నిలిచి గనిని దక్కించుకుంది. టన్ను బొగ్గు ప్రాథమిక ధరపై 6.5 శాతం అదనంగా చెల్లిస్తామని కోట్ చేయడం ద్వారా కేంద్ర నిబంధనల ప్రకారం ఈ బ్లాక్‌ను సొంతం చేసుకుంది. ఈ కోల్‌బ్లాక్‌లో సుమారు 180 మిలియన్ టన్నుల నాణ్యమైన బొగ్గు నిల్వలు (మిగతా 2వ పేజీలో)



## రమ్, విస్కీలలో కృత్రిమ ఫ్లేవర్లు.. దిగ్గజ బ్రాండ్లపై ఎఫ్‌ఎస్‌ఎస్‌ఏఐ సీరియస్

ప్రముఖ మద్యం బ్రాండ్లపై



## నీట్ నిరసనలు: విద్యార్థులపై కేసుల ఉపసంహరణకు సుప్రీం గ్రీన్ సిగ్నల్

- విద్యార్థులపై కేసుల ఎత్తివేతకు రాష్ట్రాలకు సుప్రీంకోర్టు అనుమతి
- తీవ్రమైన నేర చరిత్ర ఉన్నవారికి మాత్రం మినహాయింపు లేదని స్పష్టీకరణ
- అమాయక విద్యార్థులపై కేసులు వెనక్కి తీసుకుంటామని కోర్టుకు తెలిపిన కేంద్రం
- విద్యార్థుల ముసుగులో హింసకు పాల్పడిన వారిని వదలొద్దన్న ధర్మాసనం

# యాదాద్రి జిల్లా కే ఆదర్శంగా తాజ్ పూర్ గ్రామ అభివృద్ధి

- గ్రామ ప్రజల శ్రేయసే లక్ష్యంగా వినూత్న ఆలోచనలతో అభివృద్ధికి కృషి- సర్పంచ్ ర్యాకల సంతోష- శ్రీనివాస్

- డంపింగ్ యార్డ్ ప్రాంతం వన మహోత్సవంలా ఏర్పాటు





యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి తాజ్ పూర్ ను అభివృద్ధి పథంలో నడిపిస్తూ, వినూత్న ఆలోచనలతో గ్రామ ప్రజల శ్రేయస్సే లక్ష్యంగా గ్రామాన్ని జిల్లా స్థాయిలో అగ్రస్థానంలో నడిపిస్తున్న సర్పంచ్ ర్యాకల సంతోష- శ్రీనివాస్,ఆకర్షణీయంగా తాజ్ పూర్ డంపింగ్ యార్డు మరమ్మతులుడంపింగ్ యార్డ్ వద్ద భద్రత ఫెన్సింగ్ మరియు డోర్లు, టాయిలెట్స్ ఏర్పాటు చేయడం జరిగింది..డంపింగ్ యార్డు పరిసర ప్రాంతాలను చదును చేయించి వనమహోత్సవం కార్యక్రమం లో భాగంగా ఈ రోజు ఉపాధి కూలీల తో మొక్కలు నాటించడం జరిగింది.గ్రామంలో ఇంటింటా సేకరించినటువంటి తడి చెత్త పొడి చెత్త,శానిటరీ చెత్త, ప్రత్యేక హానికర చెత్త నాలుగు రకాలుగా విభజించినటువంటి చెత్తను గ్రామం లోని డంపింగ్ యార్డ్ కు పంపించడం జరుగుతుంది. అందులో భాగంగా శానిటరీ చెత్త మరియు ప్రత్యేక హానికర చెత్త ను ఎప్పటికప్పుడు కాల్చివేయడం జరుగుతుంది. తడి చెత్త పొడి చెత్త లో భాగంగా పాడైపోయిన కూరగాయలు పండ్ల తొక్కలు ఇతరత్రా వ్యర్థాలను సూచించిన విధంగా సర్పంచ్ వినూత్న పద్ధతిలో బయో ఎరువులు తయారు చేయించడం జరుగుతుంది. ఎరువులను గ్రామ రైతులకు విక్రయించడంతోపాటు, గ్రామ పంచాయతీకి సంబంధించిన మొక్కలకు కూడా ఎరువులను కొనుగోలు చేయకుండా ఈ ఎరువులను ఉపయోగించడం జరుగుతుంది. తద్వారా గ్రామపంచాయతీకి కూడా ఆర్థిక వనరులు సమకూరడం జరుగుతుంది. గత కొన్ని రోజులుగా ఈ డంపింగ్ యార్డ్ వద్దకు పంపిన చెత్తలో భాగంగా ఖాళీ సీసాలను మరియు ఎరువు తయారీ కోసం ఆరబెట్టిన కూరగాయలను పండ్లను ఎవరు పడితే వారు తీసుకెళ్లడం జరుగు తుంది.. .ఈ విషయాన్ని గుర్తించిన సర్పంచ్ అపరిచిత వ్యక్తులకు ప్రవేశం లేకుండా భద్రత ఫెన్సింగ్ వేసి డోర్లు ఏర్పాటు చేయడం జరిగింది.కావున గ్రామ ప్రజలారా దయచేసి మీరు మీ మీ ఇండ్ల వద్దనే పైన సూచించిన విధముగా చెత్తను నాలుగు రకాలుగా విభజించి చెత్త సేకరణ వాహనంలో వేసి గ్రామపంచాయతీకి సహకరించగలరని మనవి. గ్రామ ప్రజల శ్రేయస్సే లక్ష్యంగా,గ్రామాన్ని ప్లాస్టిక్ నిషేధ మరియు పరిశుభ్రతలో అగ్రస్థానంలో ఉంచడానికి గౌరవసర్పంచ్ చేపడుతున్నటువంటి కార్యక్రమాలకు మీ వంతు సహకారాన్ని అందించగలరు



# కృష్ణ గోపాల్ సేవా సమితి ఆధ్వర్యంలో అనాధ పాఠశాలలో అల్పాహార వితరణ

- అనాధ విద్యార్థుల కోలాహలం మధ్య ఘనంగా మెర్సిక జన్మదిన వేడుకలు



వార్త మిర్రర్ తెలంగాణ స్టేట్ బ్యూరో

కృష్ణ గోపాల్ సేవా సమితి ఆధ్వర్యంలో మెర్సిక జన్మదిన సందర్భంగా అనాధ పాఠశాల విద్యార్థులకు అల్పాహార వితరణ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. డాక్టర్ కపిల్ కుమార్ అగర్వాల్ ఆదేశానుసారం సుమారుగా 300 మంది పాఠశాల విద్యార్థులకు రుచికరమైన అల్పాహారాన్ని అందించారు. మెర్సిక జన్మదిన శుభాకాంక్షలు పురస్కరించుకొని పాఠశాలలో కేక్ కట్ చేయించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. సేవా సమితి సభ్యులు, అనాధ పాఠశాల విద్యార్థులు



**అనాధ పాఠశాల విద్యార్థుల ఆకలి తీర్చడం..ఆ భగవంతుడు మనకు ఇచ్చిన వరం- డాక్టర్ కపిల్ కుమార్ అగర్వాల్**

అనాధ పాఠశాల విద్యార్థులకు, వృద్ధాశ్రమంలో వృద్ధులకు, నిరుపేదలకు, బస్తీ వాసులకు ఒక పూట భోజనం పెట్టి కడుపు నింపడం ఆ కృష్ణ మురారి మనకు కల్పించిన వరమని అన్నారు, మీ శుభకార్యాల లో ఇతర కార్యక్రమాల్లో మీరు కూడా అనాధలకు, వృద్ధులకు, నిరుపేదల కు ఒక్క పూట భోజనం పెట్టడానికి ముందుకు రావాలని. "మానవసేవయే.. మాధవసేవగా భావించి ఈ సేవలో పాల్గొనాలని తెలిపారు. మా కృష్ణ గోపాల్ సేవాసమితి సభ్యులను సంప్రదించాలని కోరారు

# ఏజెన్సీ రిజర్వేషన్ అమలు చేయకుండా పోలీస్ నియామకాలు చేపట్టొద్దు

**....డీజీపీకి ఆదివాసీ విద్యార్థి సంఘం వినతి.. ఓయూలో నిరసన**

సికింద్రాబాద్, ఆగస్టు 3 : ఏజెన్సీ ప్రాంతాలకు వర్తించే ప్రత్యేక రిజర్వేషన్లను అమలు చేయకుండా పోలీస్ ఉద్యోగాల భర్తీ చేపట్టడం వల్ల ఆదివాసీ నిరుద్యోగ యువతకు తీవ్ర అన్యాయం జరుగుతుందని ఆదివాసీ విద్యార్థి సంఘం (ఏఎస్‌యూ) రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షుడు డాక్టర్ సాగబోయిన పాపారావు ఆందోళన వ్యక్తం చేశారు.పోలీస్ నియామకాల కోసం రాష్ట్ర ప్రభుత్వం జూలై 29న విడుదల చేసిన నోటిఫికేషన్‌లో ఏజెన్సీ ప్రాంత ఎస్టీ అభ్యర్థులకు ప్రత్యేక రిజర్వేషన్ అంశాన్ని పరిగణనలోకి తీసుకోలేదని ఆయన ఆరోపించారు. సోమవారం రాష్ట్ర డీజీపీ కార్యాలయంలో నిర్వహించిన గ్రీవెన్స్ కార్యక్రమంలో వినతిపత్రం సమర్పించిన అనంతరం ఉస్మానియా విశ్వవిద్యాలయం ఆర్ట్స్ కళాశాల ఆవరణలో ఆదివాసీ విద్యార్థులు, నిరుద్యోగ యువతతో కలిసి ప్లకార్డులు ప్రదర్శిస్తూ నిరసన చేపట్టారు.ఈ సందర్భంగా డాక్టర్ పాపారావు మాట్లాడుతూ.. 2015, 2018, 2022 పోలీస్ రిక్రూట్‌మెంట్ నోటిఫికేషన్లలో ఏజెన్సీ పోలీస్ స్టేషన్ల పరిధిలో నివసించే ఆదివాసీ అభ్యర్థులకు 75 శాతం ప్రత్యేక రిజర్వేషన్ అమలు చేసి ఉద్యోగ అవకాశాలు కల్పించారని గుర్తు చేశారు. అయితే 2026 నోటిఫికేషన్‌ను సాధారణ నియామకాల తరహాలో విడుదల చేయడం వల్ల ఏజెన్సీ ప్రాంత ఆదివాసీ యువత ఉద్యోగ అవకాశాలు కోల్పోయే పరిస్థితి ఏర్పడిందని అన్నారు.జీవో నెం.24 ప్రకారం ఏజెన్సీ అభ్యర్థులను పరిగణనలోకి తీసుకుని, జీవో నెం.49 ప్రకారం స్థానిక ఆదివాసీ అభ్యర్థులకు 75 శాతం రిజర్వేషన్ అమలు చేయాల్సి ఉన్నప్పటికీ, తాజా నోటిఫికేషన్‌లో ఆ నిబంధనలు పాటించలేదని విమర్శించారు. ఉమ్మడి ఖమ్మం, వరంగల్, ఆదిలాబాద్, మహబూబ్‌నగర్ జిల్లాల ఏజెన్సీ ప్రాంతాల్లో మొత్తం 910 పోస్టులు ఉండగా, 75 శాతం రిజర్వేషన్ అమలు చేస్తే 682 ఉద్యోగాలు స్థానిక ఆదివాసీ అభ్యర్థులకు దక్కుతాయని



తెలిపారు. ప్రస్తుతం సాధారణ రిక్రూట్‌మెంట్ విధానంలో 10 శాతం రిజర్వేషన్ అమలు చేస్తే కేవలం 92 మందికే అవకాశం లభిస్తుందని, దాదాపు 600 మంది ఆదివాసీ నిరుద్యోగ యువత ఉద్యోగ అవకాశాలు కోల్పోయే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు.అందువల్ల ఏజెన్సీ ప్రాంతాలకు వర్తించే ప్రత్యేక రిజర్వేషన్ నిబంధనలను అమలు చేసి, సంబంధిత జీవోలకు అనుగుణంగా పోలీస్ నియామకాలు చేపట్టాలని రాష్ట్ర ప్రభుత్వం, పోలీస్ రిక్రూట్‌మెంట్ బోర్డు, డీజీపీని కోరారు.ఈ కార్యక్రమంలో ఆదివాసీ విద్యార్థి సంఘం నాయకులు పాయం పాపారావు, జోగా రామకృష్ణ, కొట్టెం ప్రశాంత్, బొల్లి నాగేంద్రబాబు, ఏడుల సత్యనారాయణ, సాగబోయిన నితీష్, కుంజా రాజ్‌కుమార్, వట్టం దర్గా స్వామి, సిడం రామకిషన్ తదితరులు పాల్గొన్నారు.

# నాకు మంత్రి పదవి ఇవ్వండి.. నీళ్లు తెచ్చి చూపిస్తా: హరీశ్

హరీశ్ రావు పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా పలు అంశాలను వివరించారు. తుమ్మిడిహట్టి ప్రాజెక్టులో కాంగ్రెస్ నేతలు రూ.2,328 కోట్ల అవినీతికి పాల్పడ్డారని ఆయన ఆరోపించారు. బ్యారేజీని 152 మీటర్ల ఎత్తులో నిర్మించేందుకు మహారాష్ట్ర ప్రభుత్వం గతంలోనే అనుమతినిచ్చిందని, ఆ ఒప్పంద పత్రాలను ప్రభుత్వం బహిర్గతం చేయాలని డిమాండ్ చేశారు. తాను చెబుతున్న విషయాలు అబద్ధమని తేలితే తన పదవికి రాజీనామా చేస్తానని స్పష్టం చేశారు. రాష్ట్రంలోని ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వంపై హరీశ్ రావు తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. నదుల్లో నీటి లభ్యత ఉన్నప్పటికీ జలాశయాలను నింపడం లేదని, దేవాదుల పంపులను నడపడంలో ప్రభుత్వం ఘోరంగా విఫలమైందని మండిపడ్డారు. వరంగల్ జిల్లాలో 90 శాతం చెరువులు ఎండిపోవడం ప్రభుత్వ నేరపూరిత నిర్లక్ష్యానికి నిదర్శనమని ఆయన ధ్వజమెత్తారు. నిపుణుల సలహాలు, కేంద్ర ప్రభుత్వ అనుమతులతోనే తాము కాళేశ్వరం ప్రాజెక్టును నిర్మించామని, ఇందులో ఎలాంటి రాజకీయ కోణం లేదని హరీశ్ రావు సమర్థించుకున్నారు. తమ ప్రభుత్వంపై కాంగ్రెస్ అసత్య ప్రచారం చేస్తోందని విమర్శించారు. కాళేశ్వరం ప్రాజెక్టులో అవకతవకలు జరిగాయని, దీనికి కేసీఆర్, హరీశ్ రావులే బాధ్యులని జ్యుడీషియల్ కమిషన్ నివేదిక ఇవ్వడం, అలాగే సీబీఐ విచారణకు డిమాండ్లు వస్తున్న నేపథ్యంలో హరీశ్ రావు ఈ విధంగా ఎదురుదాడికి దిగారు.

# 'మీరు ఇవ్వలేదు.. మేమే కొట్లాడి తెచ్చుకున్నాం'.. కిషన్‌రెడ్డిపై భట్టి ఫైర్

ప్రస్తుత కేంద్ర ప్రభుత్వం కొత్తగా కేటాయించింది ఏంటని ప్రశ్నించారు. బ్లాక్ కేటాయించినప్పటికీ మైనింగ్ లీజుకు అవసరమైన అనుమతులు మాత్రం ఇవ్వలేదని చెప్పారు. కొత్త చట్టం ప్రకారం తాడిచెర్ల-2ను సింగరేణికి ఇవ్వబోమని కేంద్రం చెప్పిందన్నారు. అయితే ఆ చట్టం అమల్లోకి రాకముందే ఈ బ్లాక్ సింగరేణికి కేటాయించిన విషయాన్ని తాము ప్రధాని, కేంద్ర మంత్రుల దృష్టికి తీసుకెళ్లినట్లు వెల్లడించారు. రాష్ట్ర ప్రభుత్వం నిరంతరం పోరాడటంతో చివరకు అనుమతులు వచ్చాయని చెప్పారు. ఇప్పటికైనా అనుమతులు ఇచ్చినందుకు కేంద్రానికి ధన్యవాదాలు తెలిపారు. తెలంగాణపై నిజంగా బీజేపీకి ప్రేమ ఉంటే సింగరేణి పరిధిలో ఉన్న అన్ని బొగ్గు గనులను సింగరేణికే కేటాయించాలని భట్టి డిమాండ్ చేశారు. అదే తెలంగాణ ప్రయోజనాలను కాపాడే నిర్ణయమవుతుందని అన్నారు.

## ఇరాన్ నన్ను హత్య చేయాలని చూస్తోంది: ట్రంప్ సంచలన ఆరోపణలు

కొనసాగిస్తోందన్నారు. అయితే ప్రస్తుతం ఉన్న నాయకత్వం గతంతో పోలిస్తే కొంత హేతుబద్ధంగా వ్యవహరిస్తోందని వ్యాఖ్యానించారు. ఇరాన్‌తో కొనసాగుతున్న చర్చలు ఇక ప్రయోజనం లేవని ట్రంప్ స్పష్టం చేశారు. "ఈ రాత్రే ఇరాన్‌పై మళ్లీ తీవ్ర దాడులు చేస్తాం. వారు రోజూ ఒప్పందాన్ని ఉల్లంఘిస్తున్నారు" అని హెచ్చరించారు. కాల్పుల విరమణ ఒప్పందం ముగిసిపోయిందని తన అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. చర్చలు కొనసాగించాలని చర్చల బృందం భావిస్తే కొనసాగించవచ్చుని, కానీ వాటిపై తనకు నమ్మకం లేదన్నారు. మరోవైపు, అమెరికా బుధవారం జరిపిన వైమానిక దాడుల్లో తమ సైన్యానికి చెందిన ఎనిమిది మంది సైనికులు మరణించినట్లు ఇరాన్ ప్రభుత్వ మీడియా వెల్లడించింది. దక్షిణ ఇరాన్‌లోని బందర్ అబ్బాస్, బుషెహర్ ప్రాంతాల్లో ఈ దాడులు జరిగాయని పేర్కొంది. అమెరికా ఏకపక్ష దాడులతో ఒప్పంద నిబంధనలను ఉల్లంఘించిందని ఇరాన్ విదేశాంగ శాఖ ఆరోపించింది. దీంతో ఇరు దేశాల మధ్య ఉద్రిక్తతలు మరింత పెరిగే అవకాశాలు కనిపిస్తున్నాయి.



# పవన్ వీరాభిమాని నిరంజన్ మృతి

**అరుదైన జన్యు వ్యాధితో హైదరాబాద్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి**

**నిరంజన్ మృతిపై డిప్యూటీ సీఎం పవన్ తీవ్ర దిగ్భ్రాంతి**

**వీడియో కాల్ ద్వారా కుటుంబాన్ని పరామర్శించి భరోసా ఇచ్చిన సోనూసూద్**

హన్మకొండ : జనసేన అధినేత పవన్ కల్యాణ్‌కు వీరాభిమాని అయిన పొనుగంటి నిరంజన్ (17) అనారోగ్యంతో కన్నుమూశాడు. హన్మకొండకు చెందిన నిరంజన్, అరుదైన జన్యుపరమైన వ్యాధితో కొంతకాలంగా బాధపడుతున్నాడు. ఈ క్రమంలో హైదరాబాద్‌లోని ఒక ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మంగళవారం రాత్రి తుదిశ్వాస విడిచాడు. తీవ్ర అనారోగ్యంతో పోరాడుతున్నప్పటికీ, జీవితంపై కొండంత ఆత్మవిశ్వాసంతో ఉన్న నిరంజన్ మరణవార్త అందరినీ కలచివేసింది. నిరంజన్ మరణం గురించి తెలుసుకున్న ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ తీవ్ర దిగ్భ్రాంతికి లోనయ్యారు. ఎంతో భవిష్యత్తు ఉన్న యువకుడు ఇలా అర్ధాంతరంగా తనువు చాలించడం తనను ఎంతగానో బాధించిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. నిరంజన్ ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ, అతని కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. మరోవైపు ప్రముఖ నటుడు సోనూసూద్ సైతం ఈ విషయం తెలిసి స్పందించారు. నిరంజన్ కుటుంబ సభ్యులకు వీడియో కాల్ చేసి పరామర్శించారు. పుట్టెడు దుఃఖంలో ఉన్న తల్లిదండ్రులకు ధైర్యం చెప్పారు. ఈ కష్టకాలంలో వారికి అన్ని విధాలా అండగా ఉంటానని, భవిష్యత్తులో ఏ అవసరం వచ్చినా తాను ఉన్నానంటూ భరోసా ఇచ్చారు.

## బిజెపి ఎస్టీ మోర్చా మంచిర్యాల జిల్లా ఇన్‌చార్జ్‌గా హాపవత్ గంగాధర్ నాయక్ నియామకం..



వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి ఆగష్టు 3

జగిత్యాల జిల్లా రాయికల్ మండలం ధావన్ పెల్లి గ్రామానికి చెందిన హాపవత్ గంగాధర్ నాయక్ భారతీయ జనతా పార్టీ (బిజెపి) ఎస్టీ మోర్చా మంచిర్యాల జిల్లా ఇన్‌చార్జ్‌గా తనను నియమించినందుకు బిజెపి రాష్ట్ర అధ్యక్షులు శ్రీ నరపరాజు రామచంద్రరావు ఎస్టీ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు శ్రీ నేనావత్ రవి నాయక్ , జగిత్యాల జిల్లా అధ్యక్షులు రాచకొండ యాదగిరి బాబు కి హృదయ పూర్వక ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గిరిజన హక్కుల పరిరక్షణకు, గిరిజన సమాజం ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి తాను ఎల్లవేళలా ముందుంటానని హపవత్ గంగాధర్ నాయక్ స్పష్టం చేశారు. కేంద్రంలో ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో అమలువుతున్న సంక్షేమ ఫలాలను, గిరిజనుల కోసం ప్రవేశపెట్టిన ప్రత్యేక పథకాలను క్షేత్రస్థాయిలోకి తీసుకెళ్లేందుకు శ్రమిస్తానని అన్నారు. మంచిర్యాల జిల్లాలో ఎస్టీ మోర్చాను మరింత బలోపేతం చేస్తూ, గిరిజన సోదరుల కష్టసుఖాల్లో భాగస్వామినై, వారి సమస్యల పరిష్కారానికి నిరంతరం పోరాడతానని ఈ సందర్భంగా ఆయన హామీ ఇచ్చారు..




## సమగ్ర యువజన విధానం రూపొందించాలి -ఏఐవైఎఫ్

సంస్థాన్ నారాయణపూర్ 03( వార్త మిర్రర్ )

అఖిల భారత యువజన సమాఖ్య ఏఐవైఎఫ్ సంస్థన్ నారాయణపురం మండల సమితి సమావేశం గడ్డం యాదగిరి అధ్యక్షతన జరిగినది. లిఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు ఎల్లంకి మహేష్ పాల్గొని మాట్లాడారు రాష్ట్రంలో నిరుద్యోగ యువత తీవ్ర నిరాశకు గురవుతుందని ఎన్నికల సమయంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలని వెంటనే రాష్ట్రంలో ఖాళీగా ఉన్న ఉద్యోగాలను భర్తీ చేయాలని అన్నారు. యువతకు సమగ్ర ఉద్యోగ ,ఉపాధి విధానం రూపొందించాలి అని అన్నారు నిరుద్యోగ భృతి ఇస్తానని చెప్పి ఇప్పటివరకు అమలు చేయలేదని అన్నారు. రాజీవ్ యువ వికాస్ వెంటనే అమలు చేయాలని అన్నారు. యూత్ పాలసీని తీసుకొచ్చి యువతకు నైపుణ్యత శిక్షణ కేంద్రాలు ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో ఏఐవైఎఫ్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కొండూరు వెంకటేష్, కొండూరి రవితేజ, సింగపంగా రమేష్, కొత్త శేఖర్, కొర్ర వినోద్, కేలోతు కిషన్ నాయక్, కొండూరు నవీన్, చరణ్, హరి, ప్రభాకర్, చరణ్ తదితరులు పాల్గొన్నారు

## ఆత్మహత్యా యత్నానికి పాల్పడబోయిన వ్యక్తిని కాపాడిన పోలీస్ లు
### సురక్షితంగా కుటుంబ సభ్యులకు అప్పగింత
### బ్లూ కోల్ట్స్ కానిస్టేబుల్ సుమన్‌ను అభినందించిన జిల్లా ఎస్పీ



వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి ఆగష్టు 3వివరాల్లోకి వెళితే జగిత్యాల జిల్లా రాయికల్ మండలానికి చెందిన బోడి నాగరాజు పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకుంటానని తన కుటుంబ సభ్యులకు ఫోన్ ద్వారా తెలియజేశాడు. దీంతో ఆందోళన చెందిన కుటుంబ సభ్యులు వెంటనే డయల్-100కు సమాచారం అందించారు. సమాచారం అందుకున్న వెంటనే పోలీసులు అప్రమత్తమై నాగరాజు కోసం గాలింపు చర్యలు చేపట్టారు. మూటపల్లి ప్రాంతంలో ఆయనను గుర్తించిన పోలీసులు, అప్పటికే పురుగుల మందు సేవించిన నాగరాజును గుర్తించి ఆలస్యం చేయకుండా వెంటనే కుటుంబ సభ్యులకు సబ్యులకు సమాచారం అందించి సమీప ఆసుపత్రికి తరలించి చికిత్స అందేలా చర్యలు చేపట్టారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ శ్రీ అశోక్ కుమార్, ఐపీఎస్ మాట్లాడుతూ, అత్యవసర పరిస్థితుల్లో ప్రజలు వెంటనే డయల్-100 కు సమాదనం అందించాలని సూచించారు. విధి నిర్వహణలో అప్రమత్తత, సమయస్ఫూర్తి, మానవత్వంతో స్పందించడం ప్రతి పోలీసు సిబ్బంది బాధ్యత అని అన్నారు. బ్లూ కోల్ట్ కానిస్టేబుల్ సుమన్ వేగంగా స్పందించి గాలింపు చేపట్టి ఒక విలువైన ప్రాణాన్ని కాపాడడం అభినందనీయమని కొనియాడారు. అలాగే, ఆత్మహత్య ఏ సమస్యకూ శాశ్వత పరిష్కారం కాదని, జీవితంలో ఎలాంటి కష్టాలు, కుటుంబ సమస్యలు, ఆర్థిక ఇబ్బందులు లేదా వ్యక్తిగత ఒత్తిడులు ఎదురైనా ఆవేశపూరిత నిర్ణయాలు తీసుకోవద్దని సూచించారు.



## పుట్టిన బిడ్డకు తల్లిపాలే శ్రేయస్కరం

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి ఆగష్టు 3

పుట్టిన బిడ్డకు ఆరు నెలల వరకు తల్లిపాలే శ్రేయస్కరమని అంగన్వాడీ సూపర్వైజర్ అనూహ్య అన్నారు. సోమవారం రాయికల్ మండలం జగన్నాథ్‌పూర్, మూటపల్లి గ్రామాల్లో తల్లిపాల వారోత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఆగస్టు 1 నుండి 7 వరకు ఈ వారోత్సవాలు జరుగుతాయని ఆమె తెలిపారు. ఈ సందర్భంగా ముర్రుపాల ప్రాముఖ్యత, గర్భిణీలు, బాలింతలు పాటించాల్సిన శుభ్రత, తీసుకోవాల్సిన ఆహారం, చేయాల్సిన వ్యాయామాలపై అవగాహన కల్పించారు. అంగన్వాడీ కేంద్రాల్లో అందించే భోజనంలోని పోషక విలువల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో జగన్నాథ్‌పూర్, మూటపెల్లి సర్పంచులు పరాచ శంకర్, సంగెం కీర్తన రమేష్, పంచాయతీ కార్యదర్శులు, మౌనిక, దివ్య జ్యోతి, అంగన్వాడీ టీచర్లు, గర్భిణీలు, బాలింతలు, చిన్నారులు పాల్గొన్నారు.

# ఘనంగా తల్లిపాల వారోత్సవాలు

### తల్లి పాలు బిడ్డకు అమృతం
### సర్పంచ్ ఉప్పల విజయలక్ష్మి



సంస్థాన్ నారాయణపురం03( వార్త మిర్రర్) నారాయణపురం గ్రామపంచాయతీ ఆవరణంలో ఒకటవ అంగన్వాడీ సెంటర్ ఆధ్వర్యంలో తల్లిపాల వారోత్సవాలు ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ ఉప్పల విజయలక్ష్మి లింగస్వామి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు.పసిపిల్లలకు తల్లిపాలు అమృతం లాంటివని, రోగనిరోధక శక్తిని పెంచి ఇన్ఫెక్షన్ల నుండి రక్షిస్తాయని సర్పంచ్ తెలిపారు. పుట్టిన గంటలోనే తొలి పాలు (కోలస్ట్రమ్) పట్టాలని, మొదటి ఆరు నెలల వరకు నీళ్లు కానీ, ఇతర ఆహారాలు కానీ ఇవ్వకుండా కేవలం తల్లిపాలు మాత్రమే ఇవ్వాలని సూచించారు. సరైన పద్ధతిలో పాలు పట్టడంతో పాటు, తల్లికి తగిన విశ్రాంతి, పోషకాహారం అందేలా కుటుంబ సభ్యులు మానసిక మద్దతుగా నిలవాలని పిలుపునిచ్చారు.కార్యక్రమంలో భాగంగా తల్లులకు క్విజ్ పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ పల్లె మల్లారెడ్డి, వార్డు సభ్యులు, అంగన్వాడీ టీచర్ జయమ్మ, ఆశా వర్కర్లు, ఏఎన్ఎమ్‌లు పాల్గొన్నారు.

# స్నేహమే సమాజ నిర్మాణానికి మూలాధారం

**స్వార్థం కాదు.. విలువలతో కూడిన బంధమే నిజమైన స్నేహం**

**.....ఫ్రెండ్‌షిప్ డే ప్రత్యేక వ్యాసం**

**-- శ్రీరామ్ వెంకటేష్**



సికింద్రాబాద్, వార్త మిర్రర్ ఆగస్టు 3...స్నేహం... ఈ చిన్న పదంలో అపారమైన ప్రేమ, నమ్మకం, త్యాగం, అనుబంధం దాగి ఉన్నాయి. రక్త సంబంధం లేకపోయినా జీవితాంతం మనతో కలిసి నడిచే బంధం స్నేహం. జీవితంలో ఎన్నో విజయాలు, పరాజయాలు, సంతోషాలు, బాధలు వస్తుంటాయి. అలాంటి ప్రతి సందర్భంలో మనకు ధైర్యాన్ని ఇచ్చేది, మనల్ని అర్థం చేసుకునేది, మన వెన్నంటే నిలిచేది నిజమైన స్నేహితుడే. అందుకే సంపద, అధికారం, హోదా కంటే మంచి స్నేహితుడు గొప్పవాడని పెద్దలు చెబుతుంటారు.ప్రపంచ చరిత్రను పరిశీలిస్తే గొప్ప వ్యక్తుల విజయాల వెనుక కుటుంబ సభ్యులతో పాటు నమ్మకమైన స్నేహితుల పాత్ర ఎంతో కీలకంగా కనిపిస్తుంది. స్నేహం అనేది ఇద్దరు వ్యక్తుల మధ్య మాత్రమే పరిమితం కాకుండా కుటుంబాలను, సమాజాలను, దేశాలను కూడా ప్రభావితం చేసే శక్తిగా నిలిచింది. ఒక మంచి స్నేహం జీవిత గమ్యాన్నే మార్చగలదని చరిత్ర ఎన్నోసార్లు నిరూపించింది.భారతీయ సంస్కృతిలో స్నేహానికి అత్యున్నత స్థానం కల్పించారు. రామాయణంలో శ్రీరాముడు--సుగ్రీవుడి స్నేహం ధర్మ విజయం కోసం జరిగిన మహోన్నత బంధానికి ప్రతీకగా నిలిచింది. రాజ్యాన్ని కోల్పోయిన సుగ్రీవుడికి శ్రీరాముడు అండగా నిలవగా, సీతామాత అన్వేషణలో సుగ్రీవుడు తన సైన్యాన్ని సమర్పించాడు. ఈ స్నేహ బంధంలో స్వార్థం లేదు.. పరస్పర విశ్వాసం మాత్రమే ఉంది. అలాగే శ్రీరాముడిపై హనుమంతుడి అచంచలమైన భక్తి, విశ్వాసం ప్రపంచానికి నిజమైన స్నేహానికి అసలైన నిర్వచనం ఇచ్చాయి.మహాభారతంలో శ్రీకృష్ణుడు--అర్జునుడి స్నేహం మరో గొప్ప ఉదాహరణ. కురుక్షేత్ర యుద్ధంలో అర్జునుడు నిరాశకు గురైన సమయంలో శ్రీకృష్ణుడు సారథిగా మాత్రమే కాకుండా మార్గదర్శిగా నిలిచాడు. భగవద్గీత రూపంలో జీవిత సత్యాలను బోధించి ధర్మం కోసం పోరాడే ధైర్యాన్ని కల్పించాడు. నిజమైన స్నేహితుడు మన తప్పులను దాచిపెట్టేవాడు కాదు.. సరైన దారిని చూపించే వ్యక్తి అని ఈ సంఘటన చాటిచెబుతుంది.చరిత్రలో అనేక మంది గొప్ప నాయకులు తమ చుట్టూ నిజాయితీగా సలహాలు ఇచ్చే, ప్రజల శ్రేయస్సును కోరుకునే సహచరులను ఏర్పరచుకున్నారు. అలాంటి స్నేహబంధాలే వారి నాయకత్వాన్ని మరింత బలపరిచాయి. వ్యక్తిగత ప్రయోజనాల కంటే సమాజ ప్రయోజనాలను ముందుంచిన స్నేహాలు దేశాల అభివృద్ధికి దోహదపడ్డాయి.రాజకీయాల్లోనూ స్నేహానికి ప్రత్యేక స్థానం ఉంది. పదవుల కోసం ఏర్పడేది పరిచయం మాత్రమే. కానీ ప్రజల కోసం, ప్రజా ప్రయోజనాల కోసం కలిసి పనిచేసేది నిజమైన స్నేహం. అవసరం ఉన్నప్పుడు మాత్రమే దగ్గరయ్యేవాడు పరిచయస్తుడు. అవసరం లేకపోయినా మనతో పాటు నడిచేవాడే నిజమైన స్నేహితుడు. కష్టకాలంలో చేయి అందించేవాడు, విజయం సాధించినప్పుడు హృదయపూర్వకంగా అభినందించేవాడే నిజమైన మిత్రుడు.నిజమైన స్నేహానికి ఐదు మూల స్తంభాలు ఉన్నాయి. మొదటిది నమ్మకం. నమ్మకం లేని చోట స్నేహం నిలవదు. రెండోది నిజాయితీ. అబద్ధాలతో కొనసాగేది స్నేహం కాదు. మూడోది త్యాగం. అవసరమైనప్పుడు స్వప్రయోజనాలను పక్కనబెట్టి స్నేహితుడి కోసం నిలబడే గుణం ఉండాలి. నాలుగోది పరస్పర గౌరవం. అభిప్రాయ భేదాలు వచ్చినా గౌరవాన్ని కోల్పోకూడదు. ఐదోది కష్టకాలంలో అండగా నిలవడం. సుఖంలో అందరూ తోడుంటారు. కానీ కష్టంలో వెన్నంటి నిలిచేవాడే నిజమైన స్నేహితుడు.నేటి డిజిటల్ యుగంలో సోషల్ మీడియా ద్వారా వేలాది మంది 'ఫ్రెండ్స్' జాబితాలో చేరుతున్నారు. కానీ వారిలో ఎంతమంది నిజంగా మన కోసం నిలబడతారు అనే ప్రశ్నకు సమాధానం చాలా తక్కువ. ఫోన్‌లో ఒక సందేశం పంపేవాళ్లు ఎందరో ఉండొచ్చు. కానీ మన బాధను అర్థం చేసుకుని ఓదార్చే వ్యక్తి ఒక్కరే ఉంటాడు. అందుకే సంఖ్య కాదు.. నాణ్యతే స్నేహానికి అసలైన ప్రమాణం.స్నేహం అంటే ఒకరినొకరు ఉపయోగించుకోవడం కాదు.. ఒకరినొకరు ఉన్నత శిఖరాలకు తీసుకెళ్లడం. చప్పట్లు కొట్టడం కాదు.. తప్పు చేసినప్పుడు ధైర్యంగా సరిదిద్దడం. విజయాలను పంచుకోవడం మాత్రమే కాదు.. బాధలను కూడా పంచుకోవడం. మనలోని లోపాలను చెప్పి మంచి వ్యక్తిగా తీర్చిదిద్దే బంధమే నిజమైన స్నేహం.ఈ ఫ్రెండ్‌షిప్ డే సందర్భంగా ప్రతి ఒక్కరూ ఒక సంకల్పం చేసుకోవాలి. స్వార్థం కోసం కాదు.. విలువల కోసం స్నేహం చేద్దాం. వ్యక్తిగత లాభాల కోసం కాదు.. సమాజ శ్రేయస్సు కోసం చేతులు కలుపుదాం. కులం, మతం, ప్రాంతం, భాష అనే భేదాలను పక్కనబెట్టి మానవత్వాన్ని పెంపొందించే స్నేహబంధాలను నిర్మిద్దాం. యువత మంచి స్నేహాలను ఎంచుకుంటేనే సమాజం సరైన దిశగా పయనిస్తుంది.నిజమైన స్నేహం మనిషికి జీవితాంతం నిలిచే గొప్ప ఆస్తి. సంపద పోవచ్చు.. పదవులు మారిపోవచ్చు.. కాలం మారవచ్చు. కానీ కష్టసుఖాల్లో చేయి విడవని స్నేహితుడు జీవితంలో లభించే అత్యంత విలువైన వరం.

**ముగింపు సందేశం**

"సంపద కంటే గొప్పది మంచి స్నేహితుడు. అధికారం కంటే గొప్పది నమ్మకమైన స్నేహం. చరిత్రలో నిలిచేది విజయాలు మాత్రమే కాదు.. వాటి వెనుక నిలిచిన నిజమైన స్నేహబంధాలు కూడా. స్నేహం చిరస్థాయిగా నిలవాలంటే స్వార్థం కాదు.. విశ్వాసం, విలువలు, మానవత్వం పునాదిగా ఉండాలి."ప్రతి ఒక్కరికీ హృదయపూర్వక ఫ్రెండ్‌షిప్ డే శుభాకాంక్షలని శ్రీరామ్ వెంకటేష్ పేర్కొన్నారు.

# అభివృద్ధికి శక్తి వంచన లేకుండా కృషి చేస్తున్నాం

### - మున్సిపల్ చైర్ పర్సన్ మోగుదాల పావని రమేష్ గౌడ్



వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి ఆగస్టు 03

మున్సిపల్ అభివృద్ధికి శక్తివంచన లేకుండా కృషి చేస్తున్నట్లు, మున్సిపల్ చైర్మన్ మోగుదాల పావని రమేష్ గౌడ్ అన్నారు. సోమవారం చౌటుప్పల్ మున్సిపాలిటీలోని1వ వార్డు లింగారెడ్డిగూడెంలో సుర్కంటి యాదమ్మ ఇంటి నుండి కందాల వెంకటరెడ్డి ఇంటి వరకు అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణ పనులకు,3వ వార్డు లింగోజిగూడెంలో ఎస్సీ కాలనీలోని ఎల్లమ్మ గుడి నుండి పిల్లమారయ్య ఇంటి వరకు అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణ పనులకు,19వ వార్డులో గంజి వెంకటేశం ఇంటి నుండి బడుగు సత్యనారాయణ ఇంటి వరకు అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణ పనులకు మున్సిపల్ చైర్మన్ మోగుదాల పావని రమేష్ గౌడ్, ఆయా వార్డుల కౌన్సిలర్లతో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా చైర్ పర్సన్ మాట్లాడుతూ... మున్సిపాలిటీ సమగ్ర అభివృద్ధి కొరకు పని చేస్తున్నామన్నారు.ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పించేందుకు మున్సిపాలిటీ కట్టుబడి ఉందన్నారు. డ్రైనేజీ, రోడ్లు, తాగునీరు, పారిశుధ్యంపై ప్రత్యేక దృష్టి సారిస్తూ వార్డుల వారీగా అభివృద్ధి పనులను వేగవంతం చేస్తున్నామని తెలిపారు. ప్రజల సమస్యలను ఎప్పటికప్పుడు గుర్తించి ప్రాధాన్యత ఆధారంగా పరిష్కరిస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ గోశిక వినయ్ కుమార్, కమిషనర్ వెంకటేశ్వర నాయక్,కౌన్సిలర్లు పిల్లలమర్రి మధుసూదన్, కొసనం రాకేష్ రెడ్డి, పల్లె లావణ్య సురేందర్ రెడ్డి, పాక చిరంజీవి, మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కాసర్ల శ్రీనివాస్ రెడ్డి, మున్సిపల్ అధికారులు, సిబ్బంది ప్రజలు పాల్గొన్నారు..

# వైభవంగా 'స్టూడెంట్ క్యాబినెట్' ప్రమాణస్వీకారం..

### చౌటుప్పల్ సీఐ మన్మథకుమార్




వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి ఆగస్టు 03 విద్యార్థులు చిన్నతనం నుంచే చదువుతో పాటు నైతిక విలువలు, నాయకత్వ లక్షణాలను పెంపొందించుకోవాలని చౌటుప్పల్ సీఐ మన్మథకుమార్ అన్నారు.చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రంలోని 13వ వార్డు లో నారాయణ హైస్కూల్‌లో సోమవారం 'స్టూడెంట్ క్యాబినెట్ ఇన్స్టాలేషన్ (ప్రమాణస్వీకారం)' కార్యక్రమాన్ని వేడుకగా ఘనంగా నిర్వహించారు. ?ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సీఐ మన్మథకుమార్ హాజరై మాట్లాడారు.పాఠశాల స్థాయిలో లభించే ఇటువంటి అవకాశాలు విద్యార్థుల్లోని నాయకత్వశీ పరిపక్వతను వెలికితీసేందుకు ఎంతగానో దోహదపడతాయని పేర్కొన్నారు. నేటి యువత క్రమశిక్షణను అలవాటు చేసుకోవాలని, దురలవాట్లకు,మత్తు పదార్థాలకు పూర్తిగా దూరంగా ఉండాలని దిశానిర్దేశం చేశారు. క్రమశిక్షణతో కూడిన చదువే ఉజ్వల భవిష్యత్తుకు బాటలు వేస్తుందని అన్నారు. ?ఈ కార్యక్రమం లో పాఠశాల ఏజీఎం శ్రీనివాసరెడ్డి, ప్రిన్సిపాల్ నవనీత,ఏడీ వెంకన్న,కోఆర్డినేటర్లు రవిశంకర్, సునీత,హర్ష,ఏవో వెంకటేష్, ఉపాధ్యాయులు క్రాంతి,మాధవి, విద్యార్థినీ విద్యార్థులు,తల్లిదండ్రులు పాల్గొన్నారు..






## సమస్యలు ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలి

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి ఆగష్టు 3

జగిత్యాల జిల్లా రాయికల్ పట్టణం లో సోమవారం నిర్వహించిన పీఆర్ టీయూ రాయికల్ మండల సర్వ సభ్య సమావేశంలో ప్రభుత్వ ఉద్యోగులు, ఉపాధ్యాయులకు వెంటనే పీఆర్సీ, డీఏలు ఇచ్చి...హెల్త్ కార్డుల సమస్యలు పరిష్కరించాలని, పీఆర్ టీయూ రాయికల్ మండల శాఖ అధ్యక్షులు అంతడుపుల గంగారాజం, ప్రధాన కార్యదర్శి రాపర్తి నర్సయ్యలు ప్రభుత్వాన్ని కోరారు. ఈ సమస్యలపై రాష్ట్ర, జిల్లా శాఖలు ప్రభుత్వానికి ప్రాతినిధ్యం చేయాలని మండల కార్యవర్గం కోరింది. ఈ కార్యక్రమంలో పీఆర్ టీయూ రాష్ట్ర కార్యదర్శులు గాజెంగి రాజేశం, లక్కడి రాజిరెడ్డి, జిల్లా కార్యదర్శి దొంతి సతీష్, మండల అసోసియేట్ అధ్యక్షులు అభయ్ రాజ్, కార్యదర్శులు సిలివేరి రమేష్, ఉషకోల రాము పాల్గొన్నారు.




## ఉపాధి హామీ పథకం ద్వారా మొక్కల పంపిణీ చేసిన

సర్పంచ్ ఉప్పల విజయలక్ష్మి లింగస్వామి సంస్థాన్ నారాయణపురం03( వార్త మిర్రర్): నారాయణపురం మండల కేంద్రంలో ఉపాధి హామీ పథకం ద్వారా మొక్కలు పంపిణీ చేసిన సర్పంచ్ ఉప్పల విజయలక్ష్మి లింగస్వామి పాలకవర్గం ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ పల్లె మల్లారెడ్డి, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు గుత్త ప్రేమ్చందర్ రెడ్డి, మాజీ సర్పంచ్ కొండ్రెడ్డి నరసింహ, పంచాయతీ కార్యదర్శి నవీన్ కుమార్, 4వ వార్డు మెంబర్ సూరపల్లి వెంకటేష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు గునిగంటి రాజు గౌడ్, గ్రామ శాఖ సహాయ కార్యదర్శి రెవనపల్లి గోపాల్, ఫీల్డ్ అసిస్టెంట్ చిలువేరు నరసింహ, మాజీ వార్డ్ మెంబర్ మహమ్మద్ అడ్డు, కాంగ్రెస్ పార్టీ నాయకులు రసమల్ల గాలయ్య, వడ్డేపల్లి శివప్రసాద్, ఎండి హబ్బు, ఎండి వాజిద్ గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు





## శ్రీ ఆందోల్ మైసమ్మ దేవాలయంలో మూడవరోజు బోనాల ఉత్సవాలు...

వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిది ఆగస్టు 03 చౌటుప్పల్ మండలం దండు మల్కాపురం గ్రామంలోని శ్రీ ఆందోల్ మైసమ్మ 21వ బోనాల ఉత్సవాలు భాగంగా మూడవరోజు ఆందోళన మైసమ్మ దేవాలయంలో ముగింపు ఉత్సవాలలో భాగంగా గణపతి పూజ పూర్ణాహుతి అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా ఆలయ కార్యనిర్వాహక అధికారి సల్వాది మోహన్ బాబు మాట్లాడుతూ ఈ ఉత్సవాలకు సహకరించిన అన్ని ప్రభుత్వ శాఖ అధికారులకు ఆలయ సిబ్బందికి గ్రామ ప్రజలకు అందరికీ పేరుపేరునా కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ సంవత్సరము శ్రీ ఆందోళన మైసమ్మ బోనాల ఉత్సవాలు ఘనంగా చేశామని అలాగే భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారి ఆశీర్వాదం పొందాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీ ఆందోళన మైసమ్మ దేవాలయం చైర్మన్ కంచర్ల అశ్విని రెడ్డి, సంతోష్ మాత దేవాలయ కార్యనిర్వాహక అధికారి అలుగుబెల్లి సత్తిరెడ్డి,ఆందోల్ మైసమ్మ దేవాలయ డైరెక్టర్లుధర్మకర్తల మండలి సభ్యులు ఈడుదుల బాబు, బేతాళ నరసింహ, సిద్దిపేట ఆనందరెడ్డి, వెంకిర్యాల శివ, బాలగోని శ్రీకాంత్ గౌడ్, బొంతల యువరాజ్, మన్నే మహేందర్ రెడ్డి, దొడ్డి రాజేష్ పన్నాల, మహేందర్ రెడ్డి, ధేప రాజీవ,పంతంగి రమేష్, జొన్నగంటి దాసు,చిట్టెంపల్లి సబిత, వల్లూరి శివప్రసాద్ శర్మ గ్రామ ప్రముఖులు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## నీటి ఎద్దడి తట్టుకొనే ప్రత్యామ్నాయ పంటలు పంటలు ,కంది,పెసర,ఆముదం,జొన్నలు,సజ్జలు

వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి ఆగస్టు 03చౌటుప్పల్ మున్సిపాలిటీ కేంద్రంలోని లింగోజిగూడెం లో ఎల్ నినో ప్రభావంతో వర్షాలు తగ్గు ముఖం పట్టడం తో రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ సమావేశానికి ఏ ఈ ఓ వీణా కుమారి అధ్యక్షత సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ రైతులకు నీటి ఎద్దడి తట్టుకొనే ప్రత్యామ్నాయ పంటలు ఆరు తడి పంటలు ,కంది, పెసర,ఆముదం, జొన్నలు,సజ్జలు,కూరగాయలు వేసుకోవాలని సదస్సులో రైతులకు చెప్పడం జరిగింది.ఈ కార్యక్రమంలో 3 వ వార్డు కౌన్సిలర్ పల్లె లావణ్య సురేందర్ రెడ్డి,ప్రజా ప్రతినిధులు ,రైతులు,వ్యవసాయ విస్తరణాధికారి వీణా కుమారి, పాల్గొనడం జరిగింది..

## హామీని నిలబెట్టుకోవాలి -- మోడల్ స్కూల్ విద్యార్థులకు సీసీ రోడ్డు వెంటనే నిర్మించాలి:

**ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి తిగుళ్ళ శ్రీనివాస్ డిమాండ్...**





వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి ఆగస్టు 03

చౌటుప్పల్ మండలం కేంద్రంలోని మోడల్ స్కూల్ నుండి చౌటుప్పల్ హైవే వరకు సీసీ రోడ్డు నిర్మిస్తామని ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ఇచ్చిన హామీని వెంటనే అమలు చేయాలని భారత విద్యార్థి ఫెడరేషన్ చౌటుప్పల్ మండల కమిటీ డిమాండ్ చేసింది.ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి తిగుళ్ళ శ్రీనివాస్ మాట్లాడుతూ,ఎమ్మెల్యే రెండుసార్లు ప్రత్యక్షంగా మోడల్ స్కూల్ను పరిశీలించినప్పటికీ ఇప్పటి వరకు సీసీ రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభం కాకపోవడం చాలా బాధాకరమైన విషయం.గత నాలుగు సంవత్సరాలుగా విద్యార్థులు ఎదుర్కొంటున్న ఈ సమస్యను సంబంధిత అధికారులు పూర్తిగా నిర్లక్ష్యం చేస్తున్నారని విమర్శించారు.ముఖ్యంగా వర్షాకాలంలో మట్టి రోడ్డు పూర్తిగా బురదమయంగా మారి విద్యార్థులు జారి పడే ప్రమాదం ఏర్పడుతోందని, ప్రతిరోజూ పాఠశాలకు వెళ్లడం తీవ్ర ఇబ్బందిగా మారిందన్నారు.ఈ రహదారి విద్యార్థుల ప్రాణాలకు ముప్పుగా మారినప్పటికీ అధికారులు స్పందించకపోవడం బాధ్యతారాహిత్యానికి నిదర్శనమని అన్నారు.అధికారులు మొండి నిద్ర వీడి, ఎమ్మెల్యే ఇచ్చిన హామీని అమలు చేస్తూ మోడల్ స్కూల్ నుండి చౌటుప్పల్ హైవే వరకు సీసీ రోడ్డు నిర్మాణ పనులను తక్షణమే ప్రారంభించాలని ఎస్ఎఫ్ఐ డిమాండ్ చేసింది. లేనిపక్షంలో విద్యార్థులతో కలిసి మరింత ఉధృతంగా ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ మండల ఉపాధ్యక్షులు ఇరిగి వరుణ్ తేజ్ మండల నాయకుల పోలేపల్లి మల్లేష్, సర్వే అరవింద్, సతీష్ తదితరులు పాల్గొన్నారు

## స్థానిక పరిశ్రమల్లో స్థానిక యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలి..

**డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు గడ్డం వెంకటేష్, పల్లె మధుకృష్ణ**




వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి ఆగస్టు 03

చౌటుప్పల్ మండలం లోని ఉన్న పరిశ్రమల్లో స్థానిక యువతకు ఉపాధి ఉద్యోగ అవకాశాలు కల్పించాలని డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు పల్లె మధుకృష్ణ గడ్డం వెంకటేష్ డిమాండ్ చేశారు.చౌటుప్పల్ మండల కేంద్రంలో మండల మహాసభలో ముఖ్యాతిదులుగా పాల్గొని మాట్లాడుతూ చౌటుప్పల్ మండలం చుట్టూ అనేక పరిశ్రమలు ఉన్నాయి అట్టి పరిశ్రమలలో స్థానిక యువతకు ఉద్యోగాలు ఇవ్వడంలో యాజమాన్యాలు సుముఖత చూపడం లేదని బయట ప్రాంతం నుండి ఒరిస్సా బీహార్ మధ్యప్రదేశ్ ఉత్తర ప్రదేశ్ అనేక ప్రాంతాల నుండి వలస కూలీలను తీసుకువచ్చి స్థానిక యువతకు న్యాయం చేస్తున్నారని తీసుకు వచ్చిన వలస కూలీలకు చాలీచాలని వేతనాలు ఇస్తూ పరిశ్రమలు నడుపుతున్నారని వారు అన్నారు. ప్రభుత్వం నిబంధనల ప్రకారం స్థానిక పరిశ్రమలలో స్థానిక యువతకు 60 శాతం ఉద్యోగ అవకాశాలు కల్పించాలని ఉన్న ప్రభుత్వ నిబంధనలను తుంగలోకి స్థానిక యువతకు ఉద్యోగ అవకాశాలు ఇవ్వకుండా పరిశ్రమల యాజమాన్యాలు మొండిగా ఉన్నాయని వారన్నారు. చౌటుప్పల్ మండలం వ్యాప్తంగా అనేకమంది నిరుద్యోగ యువత ఉపాధి అవకాశాలు లేక హైదరాబాదు లాంటి మహానగరాలకు వెళ్లి షాపులలో గుమస్తాలుగా పనిచేస్తున్నారని వారు అన్నారు. ప్రస్తుతం వ్యవసాయ మార్కెట్లో హమాలీ కూలీలుగా పనిచేస్తున్నారని వారు అన్నారు. అధికారంలోకి రాకముందు రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో అధికారంలోకి రాగానే రెండు లక్షల ఉద్యోగాలు భర్తీ చేస్తామని హామీ ఇచ్చి కేవలం 67,472 ఉద్యోగాలు మాత్రమే భర్తీ చేసిందని వారు అన్నారు. నిరుద్యోగ యువతపై రాష్ట్ర ప్రభుత్వానికి కనీసం చిత్తశుద్ధి లేదని నిరుద్యోగ భృతిని ఇప్పటివరకు అమలు చేసిన పాపాన పోలేదని వారు అన్నారు. చదువుకున్న నిరుద్యోగులు ఉన్న కనీసం పరిశ్రమలలో ఉపాధి అవకాశాలు లేకపోవడంతో యువత పక్కదారులు పడుతున్నారని వారు అన్నారు. వెంటనే స్థానిక పరిశ్రమలలో స్థానిక యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని వారు డిమాండ్ చేశారు. మండల అధ్యక్షులు బోదాసు నరేష్ వీరితోపాటు రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు బూరుగు కృష్ణారెడ్డి, వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు గంగాదేవి సైదులు డివైఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యులు రత్నం శ్రీకాంత్, నత్తి నరేష్, ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు తిగుళ్ల శ్రీనివాస్ నాయకులు పల్లె శివకుమార్, గండని లక్ష్మీపతి, జంగిలి సాయి, మానే కుమారస్వామి, దబ్బటి భాను, వనం విజయ్ కుమార్, గంగాదేవి రాజు, తుపాకుల సాయి, తొర్రునూరి మల్లేశం,పాపగళ్ళ హరీష్, మాధగోని లింగస్వామి, నక్క లింగస్వామి తదితరులు పాల్గొన్నారు..

## రెండు తరాల ఉద్యమకారుల అపూర్వ సమ్మేళనానికి ఇన్‌చార్జీల నియామకం

**.....సెప్టెంబర్ 16 సభను విజయవంతం చేయాలని డా. పిడమర్తి రవి పిలుపు**



సికింద్రాబాద్, వార్త మిర్రర్ ఆగస్టు 3 : సెప్టెంబర్ 16న ఉస్మానియా విశ్వవిద్యాలయం ఆర్ట్స్ కళాశాల ప్రాంగణంలో నిర్వహించనున్న రెండు తరాల తెలంగాణ ఉద్యమకారుల అపూర్వ సమ్మేళనం విజయవంతానికి సన్నాహాలను ముమ్మరం చేశారు. ఇందులో భాగంగా సోమవారం ఆర్ట్స్ కళాశాల ఆవరణలో తెలంగాణ ఉద్యమకారుల సమావేశం నిర్వహించి ఉమ్మడి పది జిల్లాలకు ఇన్‌చార్జీలను నియమించారు.ఈ సందర్భంగా తెలంగాణ ఉద్యమకారుల సంఘం వ్యవస్థాపకుడు డాక్టర్ పిడమర్తి రవి మాట్లాడుతూ, ప్రతి జిల్లా ఇన్‌చార్జి తమ పరిధిలో సన్నాహక సమావేశాలు నిర్వహించి ఉద్యమకారులను సమీకరించాలని కోరారు. తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్న సీనియర్ ఉద్యమకారులు, యువతరం ఉద్యమకారులు ఒకే వేదికపై కలుసుకునే ఈ అపూర్వ సమ్మేళనాన్ని చారిత్రాత్మకంగా విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.ఉమ్మడి జిల్లాల ఇన్‌చార్జీలుగా వరంగల్‌కు డాక్టర్ మద్దెల సంతోష్ ముదిరాజ్, ఖమ్మానికి గడ్డం శ్రీరామ్, కరీంనగర్‌కు డాక్టర్ కావేటి సతీష్ యాదవ్, మెదక్‌కు అల్లుడు జగన్ ముదిరాజ్, రంగారెడ్డికి సంజయ్ గౌడ్, హైదరాబాద్‌కు ముప్పారి కుమార్, నిజామాబాద్‌కు ఎండల ప్రదీప్, మహబూబ్‌నగర్‌కు ఎండీ రహీం, ఆదిలాబాద్‌కు ఇండోల్ రాథోడ్, నల్లగొండకు నరేందర్ గౌడ్లను నియమించారు. ఈ సమావేశంలో ఉద్యమకారులు గద్దల అంజిబాబు, ఉద్యమకారుల సంఘం రాష్ట్ర కన్వీనర్ చందర్ నాయక్, డాక్టర్ అందే కృష్ణ, దర్శనం జాన్, దుడపాక సురేష్, బోరెల్లి సురేష్, జోగు గణేష్, నక్క మహేష్, మొగిలిగిద్ద ప్రసాద్, కల్వకుర్తి శ్రీశైలం, ఆరెకంటి శ్రీకాంత్, సత్తిగాని సతీష్, మీసాల మహేష్, నాము నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## ఓయూలో ఘనంగా వ్యాస పూర్ణిమ

**....భారత్‌ను విశ్వగురువుగా తీర్చిదిద్దడంలో అధ్యాపకులు, విద్యార్థులు భాగస్వాములు కావాలి: రాంపల్లి మల్లికార్జున్**




సికింద్రాబాద్, వార్త మిర్రర్ ఆగస్టు 3 : భారతదేశాన్ని విశ్వగురువుగా తీర్చిదిద్దాల్సిన అవసరం ఉందని, ఆ దిశగా అధ్యాపకులు, విద్యార్థులు తమ వంతు బాధ్యతను నిర్వర్తించాలని రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ (ఆర్ఎస్ఎస్) తెలంగాణ ప్రాంత కార్యవర్గ సభ్యుడు రాంపల్లి మల్లికార్జున్ పిలుపునిచ్చారు.భారతీయ శిక్షణ మండల్ తెలంగాణ ప్రాంతం, ఉస్మానియా విశ్వవిద్యాలయం సోషియాలజీ విభాగం సంయుక్త ఆధ్వర్యంలో సోమవారం ఓయూ ఆర్ట్స్ కళాశాల సోషియాలజీ విభాగం సెమినార్ హాల్‌లో వ్యాస పూర్ణిమ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన రాంపల్లి మల్లికార్జున్ మాట్లాడుతూ భారతీయ సంస్కృతి, గురు--శిష్య సంప్రదాయంలో వేదవ్యాస మహర్షి స్థానం అత్యున్నతమని పేర్కొన్నారు.వేదవ్యాసుని నుంచి ప్రారంభమైన గురు--శిష్య పరంపర ఛత్రపతి శివాజీ, స్వామి వివేకానంద, డాక్టర్ ఏ.పి.జె. అబ్దుల్ కలాం వంటి మహనీయుల ద్వారా సమాజ నిర్మాణానికి విశేష సేవలందించిందని ఆయన వివరించారు. భారతీయ జ్ఞాన సంపదను భావితరాలకు అందించడంలో విద్యాసంస్థలు కీలక పాత్ర పోషించాలని సూచించారు. ఈ కార్యక్రమానికి ఓయూ ఆర్ట్స్ ఫ్యాకల్టీ డీన్ ప్రొఫెసర్ లింగప్ప అధ్యక్షత వహించగా, భారతీయ శిక్షణ మండల్ కార్యకలాపాలపై డాక్టర్ సతీష్ రాయికింది వివరించారు. ఈ సందర్భంగా ఓయూ పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్ విభాగాధిపతి సీనియర్ ప్రొఫెసర్ అరుణ జ్యోతిని ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో బీఎస్ఎం ఆర్గనైజింగ్ సెక్రటరీ దేవరాజ్, ఓయూ సోషియాలజీ విభాగాధిపతి ప్రొఫెసర్ పి. విష్ణుదేవ్, కార్యక్రమ కన్వీనర్ డాక్టర్ సీహెచ్. పరంధాములు, కోఆర్డినేటర్ డాక్టర్ కత్తెరసాల శ్రీనివాస్, బీఎస్ఎం సభ్యులు డాక్టర్ సతీష్ మంతెన, డాక్టర్ పూర్ణచందర్, డాక్టర్ జాడీ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడి వికలాంగుల భవనల పనులను ప్రారంభించిన సర్పంచ్ ఉప్పల విజయలక్ష్మి లింగస్వామి



సంస్థాన్ నారాయణపురం ఆగస్టు03( వార్త మిర్రర్): నారాయణపురం మండల కేంద్రంలో అంగన్వాడి భవనశీ, వికలాంగుల భవనల కోసం మండల కేంద్రంలోని నల్లగొండ సహకార బ్యాంకు పెద్ద దర్వాజా ప్రక్కన గ్రామ కంట భూమిని సేకరించి, పనులు ప్రారంభించిన సర్పంచ్ ఉప్పల విజయలక్ష్మి లింగస్వామి ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ పల్లె మల్లారెడ్డి, జిల్లా కాంగ్రెస్ నాయకులు గుత్త ప్రేమ్చందర్ రెడ్డి, మాజీ సర్పంచ్ కొండ్రెడ్డి నరసింహ, పంచాయతీ కార్యదర్శి సిహెచ్ నవీన్ కుమార్, వార్డ్ సభ్యులు సూరపల్లి వెంకటేష్, పందుల యాదగిరి గౌడ్, బల్గురి శివ, చింతల శైలజ సత్యనారాయణ, మహమ్మద్ అలీమా యూసఫ్ ఖాన్,నీళ్ల అనిత శంకర్, బిజెపి నాయకులు సూరపల్లి శివాజీ, బద్దం యాదయ్య,ఏపీఎం శ్రీదేవి, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు బద్దుల మురళి యాదవ్, యూత్ కాంగ్రెస్ మండల ప్రధాన కార్యదర్శి ఉప్పల నాగరాజు, గ్రామ శాఖ సహాయ కార్యదర్శి రేవన పెల్లి గోపాల్, మాజీ వార్డ్ మెంబర్ మహ్మద్ అడ్డు, కాంగ్రెస్ పార్టీ నాయకులు గనిగంటి రాజు గౌడ్, రాస మల్ల వెంకటయ్య, బద్దుల యాదగిరి యాదవ్,ఎండి హబ్బు, వడ్డేపల్లి శివప్రసాద్, పులగొని బిక్షపతి,ఎండి వజిత్.వివిధ పార్టీల నాయకులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

